**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం**

**వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం**

**వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.**

# బులెటిన్ నెం. XXXV/10/2024

## రాష్ట్ర రైతాంగానికి

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 03.02.2024 (శనివారం) నుండి 07.02.2024 (బుధవారం) వరకు**

**గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)**

**భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.**

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 29 నుండి 33 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 15 నుండి 21 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో వాతావరణం పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 29 నుండి 36 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 16 నుండి 23 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.**

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**వరి**

- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో కాండంతొలుచు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు పిలకలు లేదా దుబ్బు చేసే దశలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకి 10 కిలోల చొప్పున వేసిన రైతులు పొట్ట దశలో 0.3 మి. లీ. క్లోరాంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. టెట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- ప్రస్తుత చలి వాతావరణ పరిస్థితులు వరి నారుమళ్ళలో జింక్ దాతువు లభ్యతను తగ్గించును. జింక్ లోప లక్షణాలు గమనించినచో జింక్ లోప నివారణకు 2 గ్రా. జింక్ సల్ఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**మొక్కజొన్న**

- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మొక్కజొన్నలో బాక్టీరియా కాండం కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు**
  - **సిఫార్సు చేసిన పొటాషియం ఎరువులను పైపాటుగా తప్పనిసరిగా అందించాలి.**
  - **పూత సమయంలో పంట బెట్టకు గురికాకుండా చూసుకోవాలి.**
  - **పొలంలో నీరు నిలవకుండా చూసుకోవాలి.**
  - **35% క్లోరిన్ కలిగిన బ్లీచింగ్ పొడి ఎకరాకు 4 కిలోలు చొప్పున వేసుకోవాలి.**
  - **3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళ చుట్టూ పోయాలి.**
- మొక్కజొన్నలో కత్తెర పురుగు గమనించడమైనది. నివారణకు
  - 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకు సుడుల లోపల తడిచేలా పిచికారి చేయాలి.
  - మోకాలు ఎత్తుదశలో ఉన్న పైరులో ఒక కిలో సున్నం మరియు 9 కిలోల ఇసుకను కలిపి మొక్క సుడులలో వేసి కత్తెర పురుగును నివారించుకోవలెను .

## జొన్న

- **జొన్నలో గులాబి రంగు కాండం తొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు ఎకరానికి 4కిలోల కార్బోఫురాన్ 3జి గుళికలను మొక్క సుడులలో వేయాలి.**
- జొన్నలో కత్తెర పురుగు నివారణకు, 0.4 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ లేదా 0.4గ్రా. ఇమామెక్టిన్ బెంజోయెట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## పెసర మరియు మినుము

- పంట పూత దశ నుండి కాయ అబివృద్ధి దశలో ఉన్నది.
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో బూడిద తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 3గ్రా. నీటిలో కరిగే గంధకం లేదా 1గ్రా. కార్బండాజిమ్ లేదా 1గ్రా. థయోఫానేట్ మిథైల్ మందును లీటరు నీటికి కలిపి 10-15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.**
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో రసం పీల్చే పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 1.5గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **పెసర మరియు మినుము పంటలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు**
  - **పొలంనుండి గుడ్ల సముదాయాన్ని ఎరివేయాలి.**
  - **జల్లెడగా ఉన్న పిల్ల పురుగులతో ఉన్న ఆకులను ఏరి నాశనం చేయాలి.**
  - **నివారణకు 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ లేదా 1.6మి.లీ. మొనోక్రోటోఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

## శనగ

- పంట పూత దశ నుండి కాయ అభివృద్ధి దశలో ఉన్నది.
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు శనగలో ఎండు తెగులు గమనించడమైనది. నివారణకు, 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదల్ల చుట్టూ పోయడంతో పాటు పైపాటుగా 13-0-45@5గ్రా. పోషకాలను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- భూమిలో తేమ తగ్గినప్పుడు లేదా బెట్ట పరిస్థితులలో పంట పూత మరియు కాయ దశలో రైజోక్టోనియా ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం. అక్కడక్కడ కొన్ని ప్రాంతాలలో ఈ తెగులు గమనించడమైనది. నివారణకు, అవకాశం ఉన్న చోట తేలికపాటి తడి ఇవ్వవలెను.
- శనగలో శనగపచ్చ పురుగు నివారణకు, ఈ క్రింది సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి.
  - శనగపచ్చ పురుగు లార్వాలను తినుటకు అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.
  - శనగపచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.
  - పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు, 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి.
  - ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 1.5గ్రా. ఎసిఫేట్ లేదా 2మి.లీ. క్వినాల్ ఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

వేరుశనగ

- పంట శాకీయ దశ నుండి కోత దశలో ఉన్నది.
- ఊడలు దిగే దశలో ఉన్న పంటలో ఎకరానికి 200 కిలోల జిప్సం వేసి మొదళ్ళ దగ్గరకు మట్టిని ఎగద్రోయాలి. దీని వలన తాలు కాయలని నివారించడమే కాకుండా గింజలలో నూనె శాతం పెరుగుతుంది.
- **కాయ దశలో ఉన్న వేరుశనగ పంటలో శనగపచ్చ పురుగు గమనించడమైనది. నివారణకు,**
  - **5శాతం వేపగింజల కషాయాన్ని పురుగులు చిన్నదశలో ఉన్నప్పుడు పిచికారి చేయాలి.**
  - **ఎదిగిన లార్వా నివారించుటకు 2మి.లీ. క్వినాల్ ఫాస్ లేదా 0.5గ్రా. ఇమామెక్టిన్ బెంజోయెట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **వేరుశనగలో కాయ అభివృద్ధి దశలో ఆలస్యంగా వచ్చే టిక్కా అకుమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు, 2 గ్రా. క్లోరోథాలోనిల్ లేదా 1 మీ. లి. టేబుకోనజోల్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **వేరుశనగలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు,**
  - **జల్లెడ ఆకులు ఏరి పురుగులను నాశనం చేయాలి.**
  - **ఎకరానికి 10-15పక్షి స్థావరాలను ఏర్పర్చుకోవాలి.**
  - **పురుగులు చిన్నవిగా ఉన్నప్పుడు 5శాతం వేపగింజల కషాయం పిచికారి చేయాలి.**
  - **ఎదిగిన లార్వా నివారణకు 1మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.2మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

ప్రొద్దుతిరుగుడు

- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రొద్దుతిరుగుడు పంటలో రసంపీల్చే పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 1.6మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2మి.లీ. డైమిథోయెట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

మిరప

- పంట పూత, కాయ ఏర్పడే దశ మరియు కాయ కోసే దశలో ఉన్నది.
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో మిడ్జ్ ఈగ ఆశించుటకు అనుకూలం. నివారణకు, ముందుజాగ్రత్తగా వేపనూనె 1500పిపియం @ 5మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు 1.6మి.లీ. కార్బోసల్ఫాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో బూడిద తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 3గ్రా. నీటిలో కరిగే గంధకము లేదా 1మి.లీ. అజాక్సిస్ట్రోబిన్ లేదా 2.5గ్రా. టేబుకొనజోల్ + గంధకము లేదా 1.5గ్రా. కార్బండజిమ్ + మాంకోజెబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో కుకుంబర్ మొజాయిక్ వైరస్ తెగులు ఆశించుటకు అనుకూలం. ఈ తెగులు పేనుబంక ద్వారా వ్యాప్తి చెందుతుంది. నివారణకు వ్యాధి సోకినా మొక్కలను పీకి నాశనం చేయాలి. వ్యాధిని వ్యాప్తి చేసే పేనుబంక నివారణకు 1.5గ్రా. ఎసిఫేట్ లేదా 0.25మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

- మిరపలో కాయకుళ్ళు మరియు కొమ్మ ఎండు తెగులు గమనించడమైనది. నివారణకు 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- కాయ ఏర్పడే దశ నుండి కాయ అభివృద్ధి దశలో ఉన్న మిరప పంటలో శనగపచ్చ పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 0.5 మి.లీ. ఫ్లూబెండమైడ్ + థయాక్లోప్రిడ్ లేదా 1.2మి.లీ. ఏమమేక్టిన్ బెంజోఏట్ + ఫిప్రోనిల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత పొడి వాతావరణ పరిస్థితులు మిరపలో తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 1.5గ్రా. అసిఫేట్ లేదా 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.3గ్రా. థయోమితాక్సం లేదా 1.0గ్రా. డైఫెన్ థయోరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## బెండ

- బెండలో తెల్లదోమ నివారణకు 1.6 మి.లీ. మొనోక్రోటోఫాస్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేనియెడల పల్లాకు తెగులు వ్యాప్తి చెందును.

## టమాట

- టమాటలో సూది పురుగు గమనించడమైనది. నివారణకు 1.5 మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## తీగజాతి కూరగాయలు

- తీగజాతి కూరగాయల పంటలలో పండు ఈగ గమనించడమైనది. నివారణకు 2మి.లీ. మలాథియాన్ లేదా 2మి.లీ ప్రోఫెనోఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## బత్తాయి మరియు నిమ్మ

- బత్తాయిలో బంక తెగులు గమనించడమైనది. నివారణకు.
  - బంక కారి కుళ్ళిన బెరడును పూర్తిగా గోకి బార్డోపేస్టు లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ పేస్టు లేదా మెటలాక్సిల్ పేస్టు చెట్లకు పూయాలి.
  - కొమ్మలపై వచ్చే బంక తెగులు నివారణకు 1గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి 15రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
  - కాయలు ఉన్న తోటకు రెండు రింగుల పద్ధతి లేదా డ్రిప్ పద్ధతిలో నీరు కట్టడం మంచిది.
- నిమ్మలో పల్లాకు తెగులు గమనించడమైనది. న్వారణకు 5గ్రా. జింక్ సల్ఫేట్ + 2గ్రా. మాంగనీస్ సల్ఫేట్ + 2గ్రా. మెగ్నీషియం సల్ఫేట్ + 2గ్రా. ఫెర్రాస్ సల్ఫేట్ + 1గ్రా. బోరాక్స్ + 6గ్రా. క్యాల్షియం లేదా సున్నం + 10గ్రా. యూరియా మిశ్రమాన్ని లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

మామిడి

- ప్రస్తుతం మామిడి పంట పూత మరియు పిందే దశలో ఉంది.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మామిడిలో తేనెమంచు పురుగు, తామర పురుగులు మరియు బూడిద తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 0.3గ్రా. డైనోటేఫురాన్ + 1గ్రా. కార్బండజిమ్ + 2.5 మి.లీ. వేపనూనె లేదా 0.5 గ్రా. థయోమిథాక్సామ్ + 2 మి.లీ. హెక్సాకొనజోల్ + 2.5 మి.లి వేప నూనె మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి